# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిర్మల్

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

NIRMAL

పేజీలు : 8
PAGES


### కాంగ్రెసోళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు..

భైంసా టౌన్, నవంబర్ 22 : కాంగ్రెసోళ్లు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నరు. ఎవుసం అంటే తెలియని పెద్ద పెద్ద నాయకులు కూడా ఇష్టమున్నట్లు అంటున్నరు. గిప్పుడు మూడు గంటల కరంటు ఇస్తమంటున్నరు. గతంల ఏడు గంటలిచ్చిన మంటున్నరు కదా.. మళ్లా అధికారంలోకి ఎందుకు రాలే.. రైతులెందుకు మద్దతియ్యలే. గది గూడా సోయి లేకుండా ఉన్నరు. కాంగ్రెస్‌ల ఉన్నోళ్లకు ఎవ్వలకు గూడా ఎవుసంపై అవగాహన లేదు. ఉంటే ఇట్ల మాట్లాడేటోళ్లు కాదు. అధికారదాహంతో ఎట్లయిన గెలవాలని అచరణకు సాధ్యంకాని హామీలు ఇస్తున్నరు. వాళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు.. మళ్లా రైతుబాంధవుడు కేసీఆరే హ్యాట్రిక్ కొడుతడు. రైతు సంక్షేమ రాజ్యం వస్తది. ఇదీ పక్కా. రాసిపెట్టుకోండి.

**- ప్రకాశ్ పటేల్, రైతు, భైంసా**



### పల్లెలు రక్తపాతమైతయ్..

సారంగాపూర్, నవంబర్ 22 : కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్‌ను రద్దు చేసి భూమాత పోర్టల్‌ను తీసుకొస్తమంటున్నరు. ఇందులో పాత పద్ధతి మాదిరిగా కాలమ్స్, కౌలుదారు పెడతామని అంటున్నరు. గతంలనే పటేల్, పట్వారీ వ్యవస్థతో అరిగోస పడ్డం. దుడ్డున్నోడితే బర్రె అనే రకంగా ఉండేది. ఎవరు డబ్బులిస్తే వారి పేరిటే రాత్రికి రాత్రే భూములు మారిపోయేవి. ఇదేందని అడిగితే భయపెట్టేవారు. చేసేదేమి లేక ఊరుకోవాల్సి వచ్చేది. గిప్పుడు మళ్లా అదే పద్ధతి అంటే ఎట్లా. మేమేమైనా పిచ్చోళ్లమా. ఆలోచన లేదా.. మళ్లా గోసపడడానికి రెడీగా లేం. పల్లెలు గొడవలు, ఘర్షణలతో రక్తపాతం అవుతాయ్.

**- చిన్నోళ్ల నర్సయ్య, రైతు, సారంగాపూర్ మండలం**



.. మధ్యపేజీలో



# ..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

# కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కే..

## కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

**'కాంగ్రెస్ 'కాలం' వస్తే..** ధరణి రద్దయితది. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు ప్రత్యక్షమైతయ్. 31 కాలమ్స్ వస్తయ్. మళ్లా పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. ఎవరు లంచమిస్తే వారి పేరుమీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే కౌలుదారు భూ యజమానిగా మారుతడు. ఈ విషయం భూ యజమానికి తెలియకుండానే జరిగిపోతది. ఇగ, కొట్లాటలు, గొడవలు మొదలై పల్లెలు రక్తపాతమవుతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తే మేం వారి భరతం పడుతామని, బుద్ధి చెప్పి తీరుతామని శపథం చేస్తున్నరు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితోనే భూములకు రక్షణ ఉందని హ్యాపీగా తెలుపుతున్నరు.

**- నిర్మల్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**

## గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

.. మధ్యపేజీలో

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్లా మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్సయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

**'కాంగ్రెస్ నాయకులూ..** ఒక్క చాన్స్.. ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ వంగి వంగి దండాలు పెడుతున్నరు. ఒక్కసారి గతం గుర్తు చేసుకోండి.. గిప్పటికే పదకొండు సార్లు ఇచ్చాం.. ఏం వెలుగబెట్టిన్రు. మాకు ఒక్క పనిజేయలే. అసలు పట్టించుకోలే. పైగా కక్ష గట్టి ఎరువులు, విత్తనాలు, సామగ్రి ధరలు పెంచి అప్పులపాలు జేసిన్రు. కోలుకోలేని దెబ్బతీసిన్రు. ఎవుసం అంటేనే విరక్తి చెందేలా చేసిన్రు. ఏడు గంటల కరెంటిచ్చి సావులకు కారణమైన్రు. గిప్పుడేమో ఎలచ్చన్లు వచ్చినయని మూడు గంటలే సరిపోతదని సన్నాయి రాగాలు పలుకుతుండ్రు. అసలు మీది ఎద్దు, ఎవుసం తెలిసిన ముఖమేనా.. కేసీఆర్ సారు 24 గంటలు ఉచితంగా కరెంటివ్వడంతో వ్యవసాయం పండుగైంది. ప్రతి ఇల్లు ధాన్యపురాశులతో కళకళలాడుతున్నది. ఇగ, మనం వాడేది 3,5 హెచ్‌పీ మోటర్లే. మీరేమో 10 హెచ్‌పీ పెట్టుకోమంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు మన వద్ద ఎవుసానికి ఎక్కడైనా వాడుతున్నరో చూపించుర్రి. దానితో నష్టాలు తెలుసా? పెట్టుకోమనంగనే సరిపోతదా.. అవగాహన లేకుండా ఇంకోసారి మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం.. మీరు గెలిచేది లేదు.. సచ్చేది లేదు..' అని రైతన్నలు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నరు. ఈ క్రమంలో 'నమస్తే' ప్రత్యేక కథనం రైతుల అభిప్రాయాలతో..

**- నిర్మల్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**

.. లోపలి పేజీల్లో

# బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం

- అభ్యర్థులకు మంగళ హారతులు, పూలవర్షంతో స్వాగతం
- పల్లెల్లో ఉత్సాహంగా కొనసాగుతున్న ప్రచార పర్వం
- బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- ఈవీఎంలో కారు గుర్తు చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థన



సారంగాపూర్ : ధనిలో ఈవీఎం చూపిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని కోరుతున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



తానూర్ : ఎడ్లబండిలో వస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి



కడెం : లింగాపూర్‌కు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న జాన్సన్‌నాయక్